PRGI REGN NO: APTEL/26/A3695

# నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE


TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :132 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : మంగళవారం - 27 అక్టోబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:132 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: TUESDAY 27 OCTOBER 2026 PAGES: 04 RS:01/

## దూసుకొస్తున్న అర్నబ్ తుపాను!

- రేపు తీరాన్ని దాటే అవకాశం
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశాకు తీవ్ర హెచ్చరికలు
- తెలంగాణలో ఎనిమిది జిల్లాలకు భారీ వర్ష సూచన




## రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ భేటీ

- తెలంగాణ రాజకీయ అంశాలపై చర్చించినట్టు సమాచారం






## బ్రెజిల్‌లో మరోసారి అరుణ పతాకం!

అధ్యక్ష ఎన్నికల్లో లూలా ఘన విజయం

**బ్రెసిలియా,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేత లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా విజయం సాధించారు. రెండో విడత ఓటింగ్‌లో ప్రత్యర్థిపై ఆధిక్యం సాధించి అధ్యక్ష పీఠాన్ని దక్కించుకున్నారు. లూలా విజయంతో బ్రెజిల్ రాజకీయాల్లో వామపక్ష శక్తుల ప్రాధాన్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది.విజయం అనంతరం లూలా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రభుత్వ మిగతా2లో...

## పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట!

- అమిత్ షాపై వ్యాఖ్యల కేసును కొట్టివేసిన సుల్తాన్‌పూర్ ప్రత్యేక న్యాయస్థానం




# అర్నబ్ తుఫాన్‌పై అప్రమత్తం..

## ప్రాణనష్టం జరగకూడదు!

### అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

### తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**అమరావతి,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** అర్నబ్ తుఫాన్ ముప్పు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. తుఫాన్ గమనాన్ని నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన సమీక్షలో తుఫాన్ ప్రభావం, సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.తుఫాన్ కారణంగా కురిసే వర్షాలు, వీచే బలమైన గాలులు, వరద మిగతా2లో...



## ఎన్నికల ప్రచార ఖర్చులపై కీలక మార్గదర్శకాలు

అభ్యర్థి పేరు, ఫొటో ఉంటే ఆ ఖర్చు వారిదే

**అమరావతి,26(నేటి మినిట్ టు మినిట్):** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార ఖర్చులపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక మార్గదర్శ కాలు జారీ చేసింది. ముద్రిత, దృశ్య మాధ్యమాల్లో ఇచ్చే ప్రకటనల్లో మిగతా2లో...







## ఎన్టీఆర్ వర్సిటీ నుంచి నోబెల్ గ్రహీతలు రావాలి!

- వైద్య పరిశోధనల్లో ప్రపంచస్థాయి గుర్తింపు సాధించాలి: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**విజయవాడ, 26(నేటి మినిట్ టు మినిట్):** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నుంచి భవిష్యత్తులో నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. వైద్య విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేపట్టి, మానవాళి ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మిగతా2లో...

## టీడీపీలోకి భారీగా చేరికలు!

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో పార్టీలో చేరిన పలువురు నేతలు




## ఏపీకి రూ.27,370 కోట్ల హరిత విద్యుత్ ప్రాజెక్టు!

● కేంద్రం భారీ నిధుల కేటాయింపు.. 7,872 కిలోమీటర్ల మేర విద్యుత్ ప్రసార మార్గాలు ● రామాయపట్నం, కొప్పాకలో కొత్త ఉపకేంద్రాలు ● సౌర, పవన విద్యుత్ తరలింపునకు ప్రత్యేక వ్యవస్థ ● 2030 నాటికి తొలి దశ అందుబాటులోకి తెచ్చే లక్ష్యం







## తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సానుకూల సంకేతం!

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో సానుకూల చర్చలు

152 మీటర్ల ఎత్తు ప్రతిపాదనపై సమగ్ర పరిశీలన

ముంపు ప్రభావం, భూసేకరణపై సంయుక్తంగా అధ్యయనం

## ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ సమష్టిగానే తీసుకున్నాం!

సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘం



# అర్నబ్ తుఫాన్‌పై అప్రమత్తం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రవాహాల తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సీఎం సూచించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయ శిబిరాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత తుఫానుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని పేర్కొన్నారు. **మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు** తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంటలను కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్య కారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. తీర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.అక్టోబర్ 28న బాపట్ల విశాఖపట్నం మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. తుఫాన్ ప్రభా వి త ప్రాంతాల్లో సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని, విద్యుత్, రవాణా, వైద్య సేవలకు అంతరా యం కలగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ వర్సిటీ నుంచి నోబెల్ గ్రహీతలు రావాలి!

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు.**పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి** వైద్య రంగంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు మెరుగైన చికిత్సలు కనుగొనే దిశగా పరిశోధనలు జరగాలని ఉపరాష్ట్రపతి సూచించారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ వైద్య సేవలు, ఆధునిక నిర్ధారణ పద్ధతులు ఆరోగ్య రంగంలో మార్పులు తీసుకొస్తున్నాయని తెలిపారు. అయితే సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా వైద్యులు మానవీయతను, రోగుల పట్ల కరుణను మరువకూడదని స్పష్టం చేశారు. రోగుల భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

**ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వైద్య విద్య, ఆరోగ్య రంగానికి అందించిన సేవలను ఉపరాష్ట్రపతి కొనియాడారు. నాలుగు దశాబ్దాలుగా వైద్య విద్యాభివృద్ధికి ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ప్రశంసించారు. వైద్యులు, యువత మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు చూపే పరిశోధనలతో దేశానికి, ప్రపంచానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు.విశ్వవిద్యాలయం 40 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ నిర్వహించిన ఈ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, పలువురు మంత్రులు, వైద్య విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపీకి రూ.27,370 కోట్ల హరిత విద్యుత్ ప్రాజెక్టు!

**అమరావతి,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** ఆంధ్రప్రదేశ్‌లో హరిత విద్యుత్ ఉత్పత్తి, సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.27,370 కోట్ల భారీ విద్యుత్ ప్రసార ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పెరుగుతున్న సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు, విద్యుత్ సరఫరా వ్యవస్థను ఆధునికీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 7,872 కిలోమీటర్ల మేర విద్యుత్ ప్రసార మార్గాలను నిర్మించనున్నారు. మొత్తం 9,500 మెగావోల్ట్ ఆంపియర్ సామర్థ్యంతో విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

రామాయపట్నం, కొప్పాక ప్రాంతాల్లో 400 కిలోవోల్టుల ఉపకేంద్రాలు నిర్మించనున్నారు. ముదిగుబ్బ, తలుపుల, పోరుమామిళ్ల ప్రాంతాల్లోనూ విద్యుత్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.కేంద్రం చేపట్టిన మూడో దశ హరిత విద్యుత్ ప్రసార పథకం కింద ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. తొలి దశను 202930 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పునరుత్పాదక విద్యుత్‌ను విద్యుత్ జాలానికి అనుసంధానించడం సులభతరమవుతుంది. పరిశ్రమలు, ఓడరేవులు, ఇతర అభివృద్ధి రంగాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడే అవకాశం ఉంది. రాష్ట్రంలో భవిష్యత్తులో పెరిగే విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

# తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సానుకూల సంకేతం!

**హైదరాబాద్,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. ప్రాణహిత నదిపై నిర్మించ తలపెట్టిన ఈ బ్యారేజీ ఎత్తు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, భూసేకరణ, పరిహారం తదితర కీలక అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మధ్య ముంబయిలో సమావేశం జరిగింది. ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు, అక్కడి ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం కలగకుండా చూడాలని ఇరు రాష్ట్రాల నేతలు అభిప్రాయపడ్డారు.**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాజెక్టు కీలకం**తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ద్వారా తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యవసాయానికి నీరు అందుబాటులోకి రావడంతో రైతులకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, వెనుకబడిన ప్రాంతాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ నేపథ్యంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకుని ముందుకు సాగాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. **152 మీటర్ల ఎత్తుకు తెలంగాణ ప్రతిపాదన**గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయించినప్పటికీ, తెలంగాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దానిని 152 మీటర్లకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ఎత్తు పెంపు వల్ల నీటి వినియోగం, నీటి తరలింపు, ముంపు ప్రాంతాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశాలను సమావేశంలో చర్చించారు. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాజెక్టు అవసరాలు, ప్రయోజనాలు, నీటి తరలింపు విధానం తదితర అంశాలను మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. సాధ్యమైనంతవరకు గురుత్వాకర్షణ ఆధారంగా నీటిని తరలించడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రాజెక్టు ఎత్తు పెంపు అవసరమని వివరించారు. **ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు సిద్ధం**బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్ర పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున, ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, వారి ప్రయోజనాలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల మహారాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడటంతో పాటు, రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఇరు రాష్ట్రాల నేతలు అభిప్రాయపడ్డారు. **స్వతంత్ర అధ్యయనానికి మహారాష్ట్ర అంగీకారం**తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం వల్ల కలిగే ప్రభావాలపై సమగ్రంగా పరిశీలన జరగాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సూచించారు. బ్యారేజీ ఎత్తు, ముంపునకు గురయ్యే భూములు, నీటి లభ్యత, పరిహారం తదితర అంశాలపై స్వతంత్రంగా సాంకేతిక అధ్యయనం చేపట్టాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల అధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి, సంబంధిత అంశాలను పరిశీలించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు.అధ్యయనంలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని ఫడ్నవీస్ సూచించారు.

# ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ సమష్టిగానే తీసుకున్నాం!

**న్యూఢిల్లీ,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలన్నీ సమష్టిగా, ఏకగ్రీవంగానే తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చింది. ఈ మేరకు న్యాయస్థానంలో ప్రతివాద అఫిడవిట్ దాఖలు చేసింది.ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్ల అభిప్రాయాలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివాదం తెరపైకి వచ్చింది. దీనిపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించగా, తాజాగా తన వాదనలను సమర్పించింది.కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం6లో ఎలాంటి మార్పులు చేయలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఉపయోగిస్తున్న ప్రకటన పత్రం ఫారం6కు భిన్నమైనదని వివరించింది. ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగానే జరుగుతాయని పేర్కొంది.ఓటర్ల వివరాల పరిశీలనలో కొన్ని పత్రాలు అవసరమైన సందర్భాల్లో బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపింది. ఈ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలన్న అభ్యర్థన చట్టపరంగా సమర్థనీయం కాదని కూడా ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో వాదించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు తదుపరి విచారణలో నిర్ణయాలు తీసుకునే విధానాన్ని పరిశీలించనుంది.

# శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**తిరుమల,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం వరాహస్వామిని దర్శించుకుని, అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.ఆలయం వద్ద అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. టీటీడీ కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర, అదనపు కార్యనిర్వహణాధికారి సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి ఉపరాష్ట్రపతి స్వామివారిని దర్శించుకున్నారు. ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం మూలవిరాట్టును దర్శించు కున్నారు. వకుళమాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామిని కూడా దర్శించుకున్నారు.అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఉపరాష్ట్రపతికి ఆశీర్వచనాలు అందించారు. టీటీడీ అధికారులు స్వామివారి చిత్ర పటం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపలికి వచ్చిన ఉపరాష్ట్రపతి గ్యాలరీల్లో ఉన్న భక్తులకు అభివాదం చేశారు. బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

# దూసుకొస్తున్న అర్నబ్ తుపాను!

**హైదరాబాద్, 26(నేటి మినిట్ టు మినిట్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను వేగంగా తీరంవైపు దూసుకొస్తున్నది. 28వ తేదీ ఉదయం బాపట్లవిశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తీరాన్ని దాటే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు.తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. అప్పుడప్పుడు గాలుల వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు పెరగవచ్చని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో ఇప్పటికే బలమైన ఈదురుగాలుల ప్రభావం కనిపిస్తున్నది. మంగళ, బుధవారాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. **తెలంగాణలో భారీ వర్ష సూచన** అర్నబ్ తుపాను ప్రభావంతో తెలంగాణలో మంగళవారం అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది.ఆ జిల్లాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తీర ప్రాంత ప్రజలు, భారీ వర్షాలు కురిసే జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ, అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వేర్వేరుగా సమావేశమయ్యారు. తొలుత తన సతీమణి జానకి శుక్లాతో కలిసి రాష్ట్రపతి ముర్మును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన రాజకీయ అంశాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్టు సమాచారం. రాష్ట్రపతి, ప్రధానితో గవర్నర్ సమావేశమైన చిత్రాలను గవర్నర్ కార్యాలయం, రాష్ట్రపతి భవన్, ప్రధానమంత్రి కార్యాలయ వర్గాలు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాయి.

# బ్రెజిల్‌లో మరోసారి అరుణ పతాకం!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతానని తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.మరోవైపు ఎన్నికల ఫలితాలపై ప్రత్యర్థి వర్గం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఓటింగ్ సమయాన్ని పొడిగించడంపై విమర్శలు చేస్తూ, ఈ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాలు చేస్తామని ప్రకటించింది. అయితే లూలా మద్దతుదారులు ఆయన విజయాన్ని స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు.లూలా విజయంపై పలు దేశాల నాయకులు అభినందనలు తెలిపారు. బ్రెజిల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల ఫలితాలు దేశ భవిష్యత్ రాజకీయ దిశపై ప్రభావం చూపనున్నాయి.

# పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట!

**లక్నో,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పరువునష్టం కేసులో ఊరట లభించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి నమోదైన కేసును ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ ప్రత్యేక న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరిం చింది. **2018లో నమోదైన కేసు** 2018 మేలో కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించాయని ఆరోపిస్తూ అప్పటి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రాహుల్ తరఫు న్యాయవాదులు ఆయన ప్రసంగాన్ని పూర్తి సందర్భంలో పరిశీలించాలని న్యాయస్థానాన్ని కోరారు.**న్యాయస్థానానికి హాజరైన రాహుల్** ఈ నెల 13న ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో న్యాయస్థానం తీర్పును వాయిదా వేసింది. సోమవారం రాహుల్ గాంధీ విచారణకు హాజరైన నేపథ్యంలో తీర్పు వెలువడింది. ఈ సందర్భంగా సుల్తాన్‌పూర్ న్యాయస్థానం ప్రాంగణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. తీర్పుపై పై న్యాయస్థానంలో అప్పీలు దాఖలవుతాయా లేదా అన్నది ఇంకా స్పష్టతకు రాలేదు.**ప్రయాణంలో కాన్వాయ్‌కు ప్రమాదం** విచారణకు హాజరయ్యేందుకు ఢిల్లీ నుంచి లక్నోకు చేరుకున్న రాహుల్ గాంధీ, అక్కడి నుంచి సుల్తాన్‌పూర్‌కు బయలుదేరారు. పూర్వాంచల్ వేగవంతమైన రహదారిపై ఆయన కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు, ఒక అంబులెన్స్ పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని, రాహుల్ గాంధీ క్షేమంగా ఉన్నారని పోలీసులు వెల్లడించారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులపై కీలక మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి పేరు లేదా ఫొటో ఉంటే, ఆ ప్రచార ఖర్చును సంబంధిత అభ్యర్థి ఎన్నికల వ్యయంలోనే లెక్కిస్తామని స్పష్టం చేసింది. అభ్యర్థి ప్రస్తావన లేకుండా కేవలం పార్టీ నాయకుల ఫొటోలతో ఇచ్చే సాధారణ ప్రకటనల ఖర్చును రాజకీయ పార్టీ ఖాతాలో నమోదు చేస్తామని తెలిపింది.పోస్టర్లు, జెండాలు, ప్రచార పలకలు తదితర ప్రచార సామగ్రిపై అభ్యర్థి పేరు ఉంటే వాటి ఖర్చును కూడా అభ్యర్థి ఖాతాలోనే లెక్కిస్తారు. పార్టీ నాయకుల ఫొటోలు మాత్రమే ఉన్న ప్రచార సామగ్రి ఖర్చు పార్టీ ఖాతాలోకి వెళ్తుంది.పార్టీ నాయకుల సాధారణ ప్రచారానికి కేటాయించిన వాహనాల్లో అభ్యర్థి కూడా ప్రచారంలో పాల్గొంటే, ఆ వాహన ఖర్చును అభ్యర్థి ఎన్నికల వ్యయంలోనే చూపించాల్సి ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ముఖ్య ప్రచారకులకు నిబంధనల ప్రకారం వాహన అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థు లు తమ ప్రచార ఖర్చుల వివరాలను ప్రతిరోజూ నమోదు చేయాలి. ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా పూర్తి వ్యయ వివరాలను సమర్పించాలి. నిర్ణయించిన వ్యయ పరిమితులను మిం చకుండా అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల నిబం ధనలను ఉల్లంఘించకుండా పారదర్శకంగా ప్రచారం సాగించేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టనున్నారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు!

**అమరావతి,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో పలువురు ఇతర పార్టీల నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కొలనుకొండకు చెందిన సీపీఎం సీనియర్ నేత కాట్రగడ్డ శివన్నారాయణ, ఆత్మకూరుకు చెందిన ముసలి జ్యోతిబసు, పేరకలపూడికి చెందిన వైసీపీ సీనియర్ నేత నూతలపాటి చెన్నకేశవరావు టీడీపీలో చేరారు.ఈమని గ్రామానికి చెందిన వైసీపీ నేత ఉయ్యూరు వెంకటేశ్వరరావు, ముద్రబోయిన శ్రీను, చిలువూరుకు చెందిన షేక్ యూసబ్ తదితరులు కూడా పార్టీలో చేరారు. వీరితో పాటు సుమారు 200 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆర్డీఓ ఆదేశాలను డిక్టేట్ చేస్తున్న టీడీపీ నేత..!

**ఆర్డీఓ కార్యాలయంలో టీడీపీ నేత పెత్తనమా?**

**స్టెనోగ్రాఫర్ పక్కన రాజకీయ నేత..**

**అప్పీళ్ల విచారణపై అనుమానాలు**


**నామినేషన్ల అప్పీళ్లలో రాజకీయ జోక్యమా?**

**అధికారిక ఛాంబర్‌లో**

**నేత ఏం చేస్తున్నారు..? ఫొటోతో చర్చ**

**ఎన్నికల అప్పీళ్లపై పారదర్శకత ఏది..?**

**అధికారుల వివరణ కోసం ఎదురుచూపులు**




**అనంతపురం, అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** ఎన్నికల నామినేషన్ల అప్పీళ్లను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా పరిశీలించాల్సిన ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ జోక్యం జరుగుతోందన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఆర్డీఓ కార్యాలయ అధికారిక ఛాంబర్‌లో స్టెనోగ్రాఫర్ పక్కనే ఓ టీడీపీ నేత కూర్చొని, ఆర్డీఓ ఆదేశాలను డిక్టేట్ చేస్తున్నట్లు కనిపిస్తున్న ఫొటో వెలుగులోకి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది.**వందకు పైగా ఎంపీటీసీ నామినేషన్లు తిరస్కరణ?** అనంతపురం జిల్లా పరిధిలో దాదాపు 100కు పైగా ఎంపీటీసీ నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు సమాచారం. దీంతో సంబంధిత అభ్యర్థులు తమ అభ్యంతరాలను, అప్పీళ్లను సమర్పించేందుకు ఆర్డీఓ కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అప్పీళ్ల పరిశీలన ప్రక్రియ ఎంతవరకు నిష్పక్షపాతంగా సాగుతోంది? అభ్యర్థులకు న్యాయం జరిగేలా విచారణ జరుగుతోందా? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. **అధికారిక ఛాంబర్‌లో రాజకీయ నేతకు ఏం పని?**ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక విధులు నిబంధనల ప్రకారం జరగాలి. ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించిన అప్పీళ్ల విచారణలో అధికారులు స్వతంత్రంగా వ్యవహరించడం అత్యంత కీలకం. అలాంటి కార్యాలయంలో ఓ రాజకీయ పార్టీకి చెందిన నేత స్టెనోగ్రాఫర్ పక్కన కూర్చొని ఆదేశాలను డిక్టేట్ చేస్తున్నట్లు కనిపించడం చర్చకు దారితీసింది. ఆ ఫొటోలో కనిపిస్తున్న దృశ్యం వెనుక అసలు వాస్తవం ఏమిటి? సంబంధిత నేత అక్కడ ఏ హోదాలో ఉన్నారు? ఆర్డీఓ ఆదేశాల రూపకల్పనలో ఆయనకు ఏమైనా పాత్ర ఉందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఫొటో ఒక్కటే ఆధారంగా అధికారిక ప్రక్రియలో జోక్యం జరిగిందని నిర్ధారించలేకపోయినా, ఈ వ్యవహారంపై సమగ్ర వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. **అప్పీళ్ల విచారణ పారదర్శకంగా సాగుతోందా?**నామినేషన్ల తిరస్కరణపై అభ్యర్థులు అప్పీల్ చేసుకోవడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం. ఆ అప్పీళ్లను పరిశీలించే అధికారులు అందుబాటులో ఉన్న రికార్డులు, ఎన్నికల నిబంధనల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ నాయకుల ప్రమేయం ఉందన్న అనుమానాలు తలెత్తితే, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ప్రతి నిర్ణయానికి తగిన కారణాలు ఉండాలి. తిరస్కరణకు గురైన నామినేషన్ల వివరాలు, అప్పీళ్లపై తీసుకున్న నిర్ణయాలు, వాటికి సంబంధించిన నిబంధనలను స్పష్టంగా వెల్లడించడం ద్వారా అనుమానాలకు తెరదించవచ్చు.**అధికారుల వివరణే కీలకం!**ఆర్డీఓ కార్యాలయంలో చోటుచేసుకున్నట్లు ప్రచారంలో ఉన్న ఈ ఘటనపై జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత ఆర్డీఓ స్పందించాల్సిన అవసరం ఉంది. ఫొటోలో కనిపిస్తున్న నేత అక్కడ ఎందుకు ఉన్నారు? అప్పీళ్ల విచారణ సమయంలో ఆయనకు ఏదైనా అధికారిక బాధ్యత అప్పగించారా? నామినేషన్ల అప్పీళ్లపై నిర్ణయాలు ఏ ప్రాతిపదికన తీసుకున్నారు? అన్న అంశాలపై స్పష్టత రావాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం నిలవాలంటే అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనే నమ్మకం ప్రజలకు ఉండాలి. రాజకీయ జోక్యం జరిగిందన్న ఆరోపణలు నిజమా, కాదా అన్నది సంబంధిత రికార్డులు, అధికారుల వివరణ, సమగ్ర విచారణ ద్వారానే తేలాలి. అప్పటివరకు ఈ వ్యవహారంపై పారదర్శకమైన వివరణ ఇవ్వడం ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా కీలకం.

# గన్‌మెన్ లేనిదే గడప దాటరా..? ఖాకీపైనే ఖబడ్దార్ అంటారా ...!

**తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు...?**

**అరెస్టుకు రంగం సిద్ధం...?**

**ఖాకీతో పెట్టుకుంటే ఖేల్ ఖతమా..? పోలీసు అధికారుల సంఘం ఘాటు హెచ్చరిక**

**నోటికి హద్దేది..? పోలీసులనే బెదిరించేంత తెగింపా**

**పదవి పోయినా పవర్ చూపిస్తారా..? ఖాకీపై వ్యాఖ్యలతో కాక రేపిన మాజీ ఎమ్మెల్యే**

**ఖాకీని కించపరిస్తే ఖబడ్దార్.. పోలీసు అధికారుల సంఘం ఫైర్**

**బెదిరింపుల రాజకీయమా..? చట్టం ముందు మీ ఆటలు సాగవు**

**యూనిఫామ్‌ను చూసి రెచ్చిపోతారా..? చట్టం రంగంలోకి దిగితే సమాధానం చెప్పాల్సిందే**

**మాటలు కోటలు దాటితే.. చట్టం గడప తొక్కాల్సిందే**

**పోలీసులకే వార్నింగులా..? ఇదేం రాజకీయ దర్పం**

**నోటి దూకుడుకు బ్రేకులెప్పుడు..? ఖాకీపై వ్యాఖ్యలతో వివాదం**

**ఖాకీని తక్కువ అంచనా వేస్తే పారపాటే.. చట్టం ముందు అంతా సమానులే**

**చట్టాన్ని గౌరవించాల్సిన వారే సవాళ్లు విసిరితే ఎలా..?**

**పోలీసులపై ప్రతాపమా..? చట్టం ముందు హోదాలన్నీ దిగదుడుపే**

**మాటలతో మంటలు.. పోలీసు సంఘం నుంచి గట్టి కౌంటర్**

**రాజకీయ మైకంలో ఖాకీ కనిపించడం లేదా..?**

**బెదిరిస్తే భయపడతారా..? విధి నిర్వహణలో వెనక్కి తగ్గేది లేదంటున్న పోలీసు సంఘం**

**నోటి పవర్ చూపిస్తే సరిపోదు.. చట్టం ముందు సమాధానం చెప్పాలి**

**ఖాకీపై కయ్యానికి కాలుదువ్వితే కుదరదు.. చట్టమే ఫైనల్**


**అధికారుల ఆత్మగౌరవంతో ఆటలా..? పోలీసు సంఘం తీవ్ర ఆగ్రహం**

**రాజకీయ హోదా అడ్డుపెట్టుకుని హుంకరిస్తారా..? చట్టానికి అంతా ఒక్కటే**

**మాటల దూకుడు మితిమీరిందా..? పోలీసు వ్యవస్థ నుంచి ఘాటు స్పందన**

**తోపుదుర్తి వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం ఫైర్.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**







**అనంతపురం, అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** పోలీసు వ్యవస్థపై, విధుల్లో ఉన్న పోలీసు అధికారులపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసినట్లు పేర్కొన్న అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం, విధుల్లో ఉన్న అధికారులను బెదిరించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు స్థానిక పోలీసు అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు తమ నిరసనను తెలియజేశారు. **ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత**శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నారని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఎండా, వానా అనే తేడా లేకుండా ప్రజా భద్రత కోసం పనిచేసే పోలీసు అధికారులపై అవమానకరమైన పదజాలంతో మాట్లాడటం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజలకు చట్టంపై నమ్మకం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాజకీయ నాయకులు సైతం సంయమనం పాటించాలని సూచించారు.**పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం**ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి పోలీసు అధికారుల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సింది పోయి, కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. విధుల్లో ఉన్న అధికారులను చెప్పులతో కొడతామంటూ బెదిరించడం, అవమానకరంగా సవాళ్లు విసరడం వంటి వ్యాఖ్యలు పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆక్షేపించారు.**చట్టానికి ఎవరూ అతీతులు కారు**చట్టం ముందు అందరూ సమానులేనని, రాజకీయ హోదా ఎంత ఉన్నా చట్టానికి లోబడి ఉండాల్సిందేనని సంఘం స్పష్టం చేసింది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలు చోటుచేసుకుంటే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరనున్నట్లు తెలిపింది. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు ఆ హక్కులో భాగం కావని పేర్కొంది. **ఎన్నికల విధుల్లో పోలీసులది నిష్పక్షపాత పాత్ర**ఎన్నికల నిర్వహణతో పాటు శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా, నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తూ ప్రతి అభ్యర్థికి, పౌరుడికి రక్షణ కల్పిస్తారని స్పష్టం చేశారు. పోలీసుల విధులను రాజకీయ వివాదాల్లోకి లాగి, వారిపై ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించడం తగదన్నారు. పోలీసుల పనితీరుపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.**ఉన్నతాధికారులు స్పందించాలి** పోలీసు వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై సమగ్రంగా పరిశీలించి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న అధికారులకు విధి నిర్వహణలో స్వేచ్ఛ, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ విభేదాలు ఏవైనా చట్టాన్ని అమలు చేసే అధికారులను బెదిరించడం ద్వారా వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయకూడదని హితవు పలికారు.**సంయమనం పాటించాలి.. చట్టాన్ని గౌరవించాలి** పోలీసుల సహనాన్ని బలహీనతగా భావించవద్దని, వ్యవస్థ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను సమర్థించబోమని సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసులపై అనవసర వివాదాలు సృష్టించకుండా, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. చట్టాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, లక్ష్మీనారాయణ, శివకుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.**తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు...?** రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై పోలీసులు నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసుల పరువుకు భంగం కలిగించడంతోపాటు, పోలీసులు, నాయకులు, ప్రజలను చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది.**అరెస్టుకు రంగం సిద్ధం...?** ఈ కేసు నేపథ్యంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏ క్షణంలోనైనా ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందన్న వార్తలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.అయితే, కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, నమోదు చేసిన సెక్షన్లు, అరెస్టుపై పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఆరోపణలపై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పందన తెలియాల్సి ఉంది.

# గార్లదిన్నె ఎంపీపీ పీఠం ముంటిమడుగు కుటుంబానికేనా?

**ఎంపీపీ రేసులో ముంటిమడుగు దీప్తి.. నామినేషన్ ఉపసంహరణతో మారిన సమీకరణాలు!**

**మండల అభివృద్ధిపై ఆశలు.. కేశవరెడ్డి కుటుంబానికి రాజకీయంగా మరో కీలక అవకాశం!**




**గార్లదిన్నె,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల పరిషత్ అధ్యక్ష పదవి ముంటిమడుగు కేశవరెడ్డి కుటుంబానికి దక్కే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కేశవరెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి భార్య ముంటిమడుగు దీప్తి ఎంపీపీ పదవిని చేపట్టనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, సోమవారం ఒకరు నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం బరిలో ఉన్న ముంటిమడుగు దీప్తికి ఎంపీపీ పదవి దక్కే అవకాశాలు మెరుగుపడినట్లు తెలుస్తోంది. అయితే, అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. **సేవా దృక్పథానికి రాజకీయ గుర్తింపు!**ముంటిమడుగు కేశవరెడ్డి కుటుంబానికి గార్లదిన్నె మండల రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. కష్టాల్లో ఉన్నవారికి ఆర్థికంగా అండగా నిలుస్తూ, ప్రచార ఆర్భాటాలకు దూరంగా తన వంతు సహాయం చేసే వ్యక్తిగా కేశవరెడ్డికి పేరుందని స్థానికంగా పలువురు పేర్కొంటున్నారు. చేసిన సహాయాన్ని ప్రచారం చేసుకోకుండా, ఒక చేత్తో చేసిన సాయం మరో చేతికి తెలియకూడదనే విధంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా చెబుతున్నారు.ఇలాంటి సేవా దృక్పథం కలిగిన కుటుంబం నుంచి ముంటిమడుగు దీప్తి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉండటంతో, మండల ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి. ఆమె నాయకత్వంలో గార్లదిన్నె మండల అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.**ప్రశాంతంగా నామినేషన్లు.. నాయకత్వంపై చర్చ!**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సమయంలో పలు ప్రాంతాల్లో చిన్నపాటి వివాదాలు, సమస్యలు తెరపైకి వచ్చినప్పటికీ, గార్లదిన్నె మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ముంటిమడుగు కేశవరెడ్డి సూచనలతో నాయకులు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించారని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.రాజకీయాల్లో పోటీ సహజమే అయినప్పటికీ, పరస్పర గౌరవంతో వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి బలాన్నిస్తుందని ఈ పరిణామం మరోసారి చాటిచెబుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.**మండల అభివృద్ధిపై ప్రజల ఆశలు!**ముంటిమడుగు దీప్తి ఎంపీపీగా బాధ్యతలు చేపడితే గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మురుగునీటి కాలువలు వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతవరకు కృషి చేస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తే ఆమె నాయకత్వం మండలానికి ఉపయోగకరంగా నిలుస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.మొత్తంగా, ముంటిమడుగు కుటుంబానికి ఎంపీపీ పదవి దక్కే అవకాశాలపై గార్లదిన్నె మండల రాజకీయాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే ఎంపీపీ పదవిపై పూర్తి స్పష్టత రానుంది. ముంటిమడుగు దీప్తికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో గార్లదిన్నె మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.




**పది రూపాయలకే వైద్యం అందిస్తున్న ప్రజా వైద్యులు డాక్టర్ శ్రీ కోణంకి శ్రీధర్ చౌదరికి ' m2m News మరియు నేటి మినిట్ టు మినిట్ తెలుగు దినపత్రిక ' తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు**

## నామినేషన్ల ఉపసంహరణకు నేడే ఆఖరు



**చిట్వేలి అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** చిట్వేలి మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియకు మంగళవారం ఆఖరి రోజు కావడంతో అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలని మండల ఎన్నికల అధికారి జయభరత్ రెడ్డి తెలిపారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సంబంధించిన బీ ఫారాలను కూడా మంగళవారం మధ్యాహ్నం 3 గంటల లోపు సమర్పించాలని సూచించారు. సోమవారం చిట్వేలి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ఖరారు చేసే క్రమంలో నామినేషన్ల ఉపసంహరణ, బీ ఫారం సమర్పణ ప్రక్రియ కీలకమని అన్నారు. పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు గడువు లోగా తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ తరపున పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన బీ ఫారాలను నిర్ణీత సమయంలోగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. గడువులోగా బీ ఫారాలు సమర్పించని అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించి,ఎన్నికల నిబంధనల ప్రకారం వారికి ఎన్నికల గుర్తులు కేటాయించే ప్రక్రియ చేపడతామని వివరించారు.మంగళవారం మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణతో పాటు బీ ఫారాల సమర్పణ ప్రక్రియ పూర్తవుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం చిట్వేలి మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు ఎంతమంది, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచే వారు ఎంతమంది అనే వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని జయభరత్ రెడ్డి తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది. దీంతో మండలంలోని ఆయా ఎంపీటీసీ స్థానాల్లో రాజకీయ పోటీపై ఆసక్తి నెలకొంది.


# " మద్యం దుకాణాలను మూసివేయాలి "

**అక్టోబర్ 30 నుండి నవంబర్ 01వ తేదీ వరకు మరియు నవంబర్ 3న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయాలి: జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**పుట్టపర్తి,అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఎన్నికలు జరిగే సంబంధిత పోలింగ్ ప్రాంతాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆదేశాల ప్రకారం, 2026 నవంబర్ 01వ తేదీన పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల పాటు, అంటే అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 05 గంటల నుంచి నవంబర్ 01 తేదీ సాయంత్రం 05 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు మూసివేయాలి. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు జరిగే రోజున (నవంబర్ 3న) కూడా ఉదయం 08 గంటల నుండి సంబంధిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు మూసివేయాల్సి ఉంటుంది.శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.సంబంధిత ప్రాంతాల్లోని మద్యం దుకాణాల నిర్వాహకులు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహేశ్వర పూజ





**అరుణాచలం:అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సద్గురు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అరుణాచలంలో మహేశ్వర పూజ నిర్వహించారు. సుమారు 200 మంది సాధువులకు పూజలు నిర్వహించి, దక్షిణతో పాటు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమం కూరపాటి రమేష్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మహేష్ ఆర్థిక సహకారంతో జరిగింది. ఈ వివరాలను సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 24న అరుణాచలంలో జరిగే మహా జ్యోతి కార్యక్రమానికి సాయి ట్రస్ట్ తరఫున నెయ్యి సమర్పించనున్నారు. భక్తులు రూ.750 విరాళంగా అందిస్తే, వారి పేరు మీద ఒక కిలో నెయ్యి సమర్పించనున్నట్లు విజయ సాయికుమార్ తెలిపారు.


## మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**- ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్**



**కర్నూలు అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి జీవితాన్ని, ఆయన రచించిన రామాయణం ద్వారా సమాజానికి అందించిన ధర్మం,నీతి,సత్యం వంటి విలువలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రం,ఈవీఎం స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రం,పోలింగ్ కేంద్రాల పరిశీలన




**కర్నూలు అక్టోబర్ 26(నేటి మినిట్ టు మినిట్):** కర్నూలు నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సోమవారం గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని అథీనా స్కూల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, వెంకటరమణ కాలనీ వెనుక ఉన్న కేశవరెడ్డి స్కూల్, శ్రీజ స్కూల్ పోలింగ్ కేంద్రాలతో పాటు ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పరిశీలించారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు.స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కొనసాగిస్తూ నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కర్నూలు రేంజ్ డీఐజీ తో పాటు కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి ఉన్నారు.

M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782, HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.